# సి.ఎస్.ఎస్.ఆర్ & ఎస్.ఆర్.ఆర్.ఎం డిగ్రీ & పి.జి కళాశాల

*Accredited by NAAC B++ Grade* *Recognized under section 2(f) & 2(B) of the UGC Act, 1956.*

కమలాపురం - 516 289, కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్.

## భావవీణ ప్రత్యేక సంచిక

Journal of Literary, Culture & Language Studies

Vol. 18 - Issue. 10 - Spl. Edition - October 2021 - ISSN No. : 2456-4702

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC CARE - Journal
Arts & Humanities
Sl.No. : 35




# అంతర్జాతీయ సదస్సు

తేదిలు : 4, & 5 అక్టోబర్ 2021



# ఆధునిక తెలుగు కవిత్వం - సమకాలీన సమస్యలు

తెలుగు శాఖ

“దేశ భాషలందు తెలుగు లెస్స”





నిర్వహణ :
**శ్రీ సి.వి. రాజగోపాలరెడ్డి**
ప్రధానాచార్యులు



సదస్సు సంచాలకులు :
**డా॥. పల్లా కృష్ణ**
తెలుగు విభాగాధిపతి

| | | |
|---|---|---|
| 26. సిరికి స్వామినాయుడు కవిత్వం - సమాజం | - డా॥. దార్లపూడి శివరామకృష్ణ | 130 |
| 27. ప్రతిజ్ఞ గేయం - శ్రీశ్రీ ధ్యేయం | - రగుతు షణ్ముఖరావు | 132 |
| 28. వాన వెలిశాక కవిత్వం - సమకాలీన సమస్యల చిత్రణ | - డా॥. సత్యగాయత్రి జనమంచి | 137 |
| 29. గురజాడ - రాయప్రోలు వారి సమకాలీన అంశాలు | - బి.మారెప్ప | 142 |
| 30. ఆధునిక సాహిత్యంలో - గురజాడ వారి కన్యక | - పెరుమాండ్ల శివకళ్యాణి | 145 |
| 31. మైనారిటీ కవిత్వం - సమకాలీన మస్యలు | - డా॥. యల్. నాగలక్ష్మిదేవి | 147 |
| 32. కాళోజి కవిత్వం - వ్యక్తిత్వ వికాసం | - డా॥. పుట్ట శ్రీనివాసులు | 150 |
| 33. తెలంగాణ ఉద్యమ కవిత్వం - ప్రజా చైతన్యం | - గడ్డం నాగేందర్ | 153 |
| 34. అనిమేష దీర్ఘ కవిత - వలస జీవుల సమస్యలు | - డా॥. వి. పవన్ కుమార్ రెడ్డి | 159 |
| 35. ఆధునిక కవిత్వం - రూపురేఖలు - పరిశీలన | - చిరంజీవి వోనె | 162 |
| 36. గురజాడ కవిత్యం సామాజిక సమస్యలు | - నండూరి అనంతలక్ష్మి | 166 |
| 37. రాయప్రోలు సుబ్బారావు గారి స్నేహలత - సామాజిక సందేశం | - చెరుకుపెల్లి సునంద | 169 |
| 38. శ్రీశ్రీ కవిత్వంలో సమకాలీనత విశ్లేషణ | - మొర్రి పిచ్చయ్య | 172 |
| 39. గురుజాడవారి కాసులు కవిత - ఒక పరిశీలన | - యామవరం రాజేష్ కుమార్ | 175 |
| 40. ఆధునిక తెలుగు కవిత్వం - శ్రీశ్రీ గారు | - కె. రంగనాయకులు | 179 |
| 41. నూతలపాటి గంగాధరం రచనలు - సామాజిక దృష్టి | - డా॥. ఉడాలి విష్ణుప్రియ | 183 |
| 42. స్త్రీవాద కవిత్వంలో దళిత స్త్రీవాద స్వరం | - టి. వెంకట నారాయణ | 189 |
| 43. తిలక్ - తపాలా బంట్రోతు - మానవతా వాదం | - పట్నాన ధర్మారావు | 192 |
| 44. వచన కవిత్వం - బాలల సమస్యల చిత్రణ | - బి. అమ్ములు & - సి. త్రివేణి | 196 |
| 45. గురజాడ కవిత్వం - సాంఘిక సమస్యల చిత్రణ | - యస్. కులదీపక్ & - బి. సుబ్బరాయుడు | 198 |
| 46. ఆధునిక తెలుగు కవిత్వం - ప్రపంచీకరణ | - సి. వరలక్ష్మి & - బి. రజిత | 200 |
| 47. ఆధునిక తెలుగు సాహిత్యం సమకాలీన సమస్యలు | - కె. వెంకట స్వామి | 202 |
| 48. ఆధునికాంధ్ర కవిత్వంలో అభ్యుదయ కవిత్వం వికాసం... | - డా॥. పెండ్యాల లావణ్య & - డా॥. బూసి వెంకటస్వామి | 206 |
| 49. గురజాడ సంఘసంస్కరణోద్యమ పాత్ర - పూర్ణమ్మ | - డా॥. ఎం. లక్ష్మయ్య | 210 |

# గురజాడ సంఘసంస్కరణోద్యమ పాత్ర - పూర్ణమ్మ

- డా॥. ఎం. లక్ష్మయ్య, తెలుగు ఉపన్యాసకులు, సి.ఎస్.ఎస్.ఆర్ & ఎస్.ఆర్.ఆర్.ఎం. డిగ్రీ & పి.జి కళాశాల, కమలాపురం, కడప జిల్లా.

గురజాడ వేంకట అప్పారావు సెప్టెంబరు 21, 1862 వ సంవత్సరంలో కౌసల్యమ్మ, వేంకట రామదాసు దంపతులకు విశాఖపట్టణం జిల్లా రాయవరంలో జన్మించాడు. అతనికి ఒక తమ్ముడు ఉన్నాడు. అతడే శ్యామలారావు. గురజాడ అప్పారావు కుటుంబం వారి తాతల కాలంలో కృష్ణ జిల్లాలోని గురజాడ గ్రామం నుండి విశాఖ జిల్లాకు వలస వచ్చారు. పూర్వం వారి తాతలు గురజాడలో నివసించేవారు కాబట్టి వారి ఇంటిపేరు గురజాడగా నిలిచిందని భావించవచ్చు. గురజాడ అప్పారావు పది సంవత్సరాల వరకు చీపురుపల్లిలో చదువుకున్నాడు. తర్వాత అతని తండ్రి మరణించడంతో విజయనగరానికి వస్తాడు. కుటుంబం పేదరికంలో ఉన్నప్పటికీ గురజాడ చదువును కొనసాగించాడు. అప్పటి ఎం.ఆర్.కళాశాల ప్రధానాచార్యులు సి.చంద్రశేఖర శాస్త్రి గురజాడ అప్పారావుకు అన్ని విధాలుగా తోడ్పాటును అందించాడు. గురజాడ 1882లో మెట్రిక్యులేషన్ పూర్తి చేసి, 1884లో ఎఫ్.ఎ చేశాడు. విజయనగరంలో బి.ఎ చదువుతున్నప్పుడు వాడుక భాషా ఉద్యమ నాయకుడు గిడుగు రామమూర్తి అతనికి సహాధ్యాయుడు. వారిద్దరూ ప్రాణ స్నేహితులు. 1885లో అప్పారావు అప్పల నరసమ్మను వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు జన్మించారు.

గురజాడ అప్పారావు విజయనగరంలో స్థిరనివాసాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. విజయనగర సంస్థాన గజపతి రాజుతో అతనికి మంచి సంబంధాలు ఉండేవి. 1887లో విజయనగరం కాంగ్రెస్ పార్టీ సమావేశంలో అతను మొదట ప్రసంగించాడు. అదే సమయంలో సాంఘిక సేవకై విశాఖ వాలంటరీ సర్వీసులో చేరాడు. 1889లో ఆనంద గజపతి డిబేటింగ్ క్లబ్బుకు ఉపసాధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. తమ్ముడు శ్యామలరావుతో కలసి ఆంగ్లంలో పద్యాలు రాశాడు. వీరు వాసిన ఆంగ్ల పద్యం సారంగధర. ఆ పద్యాన్ని అందరూ మెచ్చుకున్నారు. కలకత్తాలో ఉన్న రీస్ అండ్ రోయట్ ప్రచురణకర్త శ్రీ శంభుచంద్ర ముఖర్జి గురజాడ అప్పారావును తెలుగులో రచనలు చేయడానికి ప్రోత్సహించాడు.

ఆంగ్లంలో ఎంత గొప్పగా రాసినా అది పరభాషేనని, తన మాతృభాషలో వారు ఇంకా గొప్పగా రాయగలరని అతడంటాడు. ఇండియన్ లీషర్ అవర్ ఎడిటర్ గుండుకుర్తి వెంకట రమణయ్య కూడా గురజాడను ప్రోత్స హించాడు. 1884లో మహారాజా కాలేజి వారి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా చేరాడు. 1886లో డిప్యూటి కలెక్టరు కార్యాలయంలో హెడ్‌క్లర్క్‌గా చేరాడు. 1886 రాజావారి ఆస్థానంలో, 1887లో కళాశాలలో అధ్యాపక పదవిని నిర్వహించాడు. 1891లో విజయనగర సంస్థానంలో సంస్థాన శాసన పరిశోధకునిగా నియమించబడ్డాడు. 1897లో మహారాజు ఆనంద గజపతి చిన్న వ్యాదితో మరణిస్తాడు. తర్వాత రీవా మహారాణి, అప్పల కొండమాంబ గారికి వ్యక్తిగత కార్యదర్శిగా నియమించ బడుతాడు.

1911 సంవత్సరంలో మద్రాసు విశ్వవిద్యాలయం బోర్డ్ ఆఫ్ స్టడీస్‌లో సభ్యత్వం లభిస్తుంది. 20 వ శతాబ్దంలో జరిగిన వ్యావహారిక భాషోద్యమంలో గురజాడ అప్పా రావు, గిడుగు రామమూర్తి పంతులుతో కలిసి పోరాటం చేశాడు. వారిద్దరూ వివిధ పత్రికల్లో, సభల్లో, మద్రాసు విశ్వవిద్యాలయంలో గ్రాంథిక భాషా వాదులతో తలపడు తారు. గిడుగు వాదనాబలానికి గురజాడ రచనాశక్తి వ్యావహారిక భాషోద్యమానికి ఉపయోగపడిందని చెప్పవచ్చు.

**పూర్ణమ్మ :**

పూర్ణమ్మ గేయాన్ని గురజాడ కరుణ రసాత్మకంగా రాశారు. ఆ గేయంలో ఉన్న ఇతివృత్తం కన్యాశుల్కం అనే దురాచారాన్ని గురించి తెలియజేసిందని భావించ వచ్చు. ఆనాటి సమాజంలో కన్యాశుల్కం దురాచారానికి బలవుతున్న బాలికల పట్ల అత్యంత కరుణతో వారికి సమాజం చేస్తున్న అన్యాయాన్ని కళ్ళకు కట్టినట్లు చిన్నారి బాలికలకు ప్రతినిధిగా పూర్ణమ్మ అనే పేరుతో ఈ రచన చేశాడు.

కొండల నడమను కోనొకటున్నది
కోనకి నడుమా కొలనొకటుంది
కొలని గట్టునా కోవెల లోపల
వెలసెను బంగరు దుర్గమ్మ
పూజారింటను పుట్టెను చిన్నది
పుత్తడిబొమ్మ పూర్ణమ్మ
అన్నల తమ్ముల కనుగే దుర్గకు
పూజలు పువ్వులు కోసేది

పుత్తడి బొమ్మ పూర్ణమ్మ పూజారింటిలో జన్మిస్తుంది. ఆమె ప్రతి రోజు దుర్గ గుడికెళ్లి అమ్మవారికి పూజలు చేసి వచ్చేది.

కాసుకులోనై తల్లీ తండ్రీ
నెనరూ న్యాయం విడనాడి
పుత్తడి బొమ్మను పూర్ణమ్మను వొక
ముసలి మొగుడుకు ముడివేస్రి

పూర్ణమ్మ తల్లిదండ్రులు డబ్బులకు ఆశపడి కూతుర్ని ఒక ముసలోడికిచ్చి పెళ్లి చేస్తారు.

ఆటల పాటల తోటి కన్నియలు
మొగుడుతాత యని కేలించ
ఆటల పాటల కలియక పూర్ణమ్మ
దుర్గను చేరి దుక్కించి

పూర్ణమ్మను తన తోటి స్నేహితులు తన మొగుడు ముసలితాతని పరిహాసం చేస్తారు. వారి మాటలకు పూర్ణమ్మ బాధపడుతుంది.

కొన్నాళ్ళకు పతి కొనిపోవచ్చెను
పుత్తడిబొమ్మను పూర్ణమను
చీరెలు సొమ్ములు చాలగ దెచ్చెను
పుత్తడిబొమ్మకు పూర్ణమకు

పూర్ణమ్మను తన ఇంటికి తీసుకుపోవడానికి మొసలి భర్త వస్తాడు. వస్తు వస్తూ పూర్ణమ్మకు చీరెలు, సారెలు అన్ని తెస్తాడు. డబ్బు ఉన్నవాడు కాబట్టి అన్ని కొని తీసుకొస్తాడు.

చీకటి నిండెను కొండల కోనల
మేతకు మెకములు మెసల జనెన్
దుర్గకు మెడలో హారము లమరెను
పూర్ణమ యింటికి రారాయె

కన్నుల కాంతులు కలవల చేరెను
మేలిమి జేరెను మేని పసల్
హంసల జేరెను నడకల బెడగులు
దుర్గను చేరెను పూర్ణమ్మ

తన భర్త ముసలివాడని తోటి వారు కేలిచేస్తున్నారు. వదినలు కూడా నవ్వుకుంటున్నారు. ఎప్పటిలాగే ఒక రోజు సాయంత్రం పూర్ణమ్మ దుర్గ గుడి దగ్గరకు వెళ్ళి అమ్మవారిని అలంకరించి తాను ముసలిభర్తలో కాపురం చెయ్యడం ఇష్టంలేక దుర్గలో కలిసిపోతుంది.

ఏదైనా ఒక సమస్య యొక్క దుష్ప్రభావం సమాజం లోని కొద్ది కులాలకే పరిమితమైవుంటే మౌలికంగా ఆ సమస్యను కుల సమస్యగానే పరిగణించాల్సి ఉంటుంది. అలా కాక సమస్య దుష్ప్రభావం సమాజంలోని అధిక శాతం ప్రజలందరిలోను కనిపిస్తుంటే లేదా ఎక్కువ సంఖ్యలోని కులాలకి వ్యాపించి అతలాకుతలం చేస్తుంటే దానిని మొత్తం సమాజాన్ని పట్టి పీడిస్తున్న సమస్యగా, సామాజిక సమస్యగానే పరిగణించాల్సి ఉంటుంది. నాడు మొత్తం సమాజం జనాభాలో బ్రాహ్మణ సామాజిక వర్గం 5 శాతానికి అటు ఇటూగానే ఉంటుంది. మిగిలిన జనాభాలో 60-70 శాతం బలహీన దళిత వర్గాలు కాగా మిగిలిన బ్రాహ్మణేతర అగ్ర వర్ణాలు 20 శాతం లోపే

ఉండవచ్చు. ముప్పిరిగొన్న చాందస భావాలు, మార్పును ప్రతిఘటించే భావజాలం ఎక్కువగా ఉన్న చాందస సమాజంపై ఇటువంటి ఆచారాల ప్రభావం దారుణంగా కనిపిస్తుంది. ఐతే అంతిమంగా ఇటువంటి దురాచార దుష్ప్రభావానికి బలయ్యేది అటువంటి చాందస సమాజం లోని అన్నెం పన్నెం ఎరుగని నోరు మెదపని పిల్లలు స్త్రీలే అన్నది అనాది నుండి మనకు తెలిసినదే. ఒక పూజారింటను పుట్టిన పుత్తడి బొమ్మ పూర్ణమ్మ అటువంటి చాందససమాజపు వడిలో పుట్టి పెరిగిన బాలిక కాబట్టే ఆమె జీవితం విషాదకరంగా ముగిసి కంట తడి పెట్టిస్తుంది. ఆదే ఆ పసి మొగ్గ వేరే సామాజికవర్గపు వడిలో పూసి వుంటే ఫలితం ఇంత దారుణంగా చిదిమి వేయబడి ఉంటుందా అని ప్రశ్నిస్తే కాదనే చెప్పవచ్చు.

దళిత కులాలలో స్త్రీలు పురుషులతో సమానంగా కష్టపడడం అన్నిటికి మించి స్త్రీ శ్రమశక్తి అవసరాలు నాటి దళిత సమాజాలలో తప్పనిసరి కావడంతో వారు తమ స్త్రీలను ఉత్పత్తి ప్రక్రియకు దూరం చేసుకోలేదు. అలా దూరం చేసుకున్న రోజున ఆయా దళిత కులాలు మనజాలలేవు కూడా. అందువల్లనే అటువంటి చాందస ఆచార దుష్ప్రభావాలు బలహీన దళిత సామాజిక వర్గాలలో కనిపించవు. ఆర్థికంగా, శక్తి పరంగా ఉన్న నేటి ఉన్నత వర్గాలు కూడా ప్రాచీన ఆచారాలను పైపైకి పాటిస్తున్నట్లు మనకు కనిపిస్తున్నప్పటికి వాటి వల్ల కలిగే దుష్ప్రభావ ఫలితాలను లెక్క చేయకపోవడం నేటికి మనకు అనుభవైకవేద్యమే.

## ముగింపు :

ఒక కవి తాను పుట్టి పెరిగిన సామాజిక వర్గంతోనే కాక మొత్తం సమాజంతో సహజంగా మమేకమై తరతమ భేదం లేకుండా బాదితుల పట్ల సహానుభూతి చెంది నపుడు, పీడితుల సమస్యల పట్ల నిబద్ధతతో సహజంగా ఆక్రోశించినపుడు, ఆ ఒరవడిలో స్పందిస్తూ వెలువ రించిన సహజ కవిత్వం అతని వర్గాన్నే కాక మొత్తం సమానాన్నే ఒక కుదుపు కుదిపేస్తుంది. అతని సామాజిక వర్గంలోనే కాక మొత్తం సమాజ ప్రక్షాళనకు బీజం వేస్తుంది. సామాజిక మార్పునకు నాంది పలుకుతుంది. అది ఒక గబ్బిలం కావచ్చు. ఒక పూర్ణమ్మ కావచ్చు. అసలు సమస్యకు కాలదోషం పట్టినా, సమస్య ప్రభావం కనుమరుగైనా చరిత్రలో ఆ సహజకవి సృజన అజ రామరమై నిలుస్తుంది. తరాలు మారినా, సమస్య మూలాలు చెదిరినా మనలను ఆలోచింపచేస్తుంది. పుత్తడి బొమ్మ పూర్ణమ్మ అనే కరుణ రసాత్మకమైన గేయం అటువంటి సహజ కవిత్వం నుండి జారువాలిన ఆణిముత్యం అనడంలో ఏ మాత్రం సందేహం లేదు.

## ఆధార గ్రంథాలు :

1. కన్యాశుల్కం - గురజాడ అప్పారావు
2. దిద్దుబాటు - గురజాడ అప్పారావు
3. పూర్ణమ్మ - గురజాడ అప్పారావు